అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరికలు

-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

బీఆర్ఎస్‌లో చేరిన యువకులకు పార్టీ కండువా కప్పుతున్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త ఃి

రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై బీఆర్ఎస్‌లోకి చేరికలు పెరుగుతున్నాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధి గిర్మాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అభిలాష్ గౌడ్, శ్రీకర్, ప్రవీన్, నవీన్, మహేష్‌తో పాటు 50 మంది యువకులు మేడ్చల్‌లోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం మంత్రి సమక్ష్యంలో బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంటికి చేరాయని, పేద ప్రజలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణ జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని, అందరు కలిసి కట్టుగా ఉండి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, నాయకులు నర్సింహారెడ్డి, రాజమల్లారెడ్డి, బాలమల్లేష్, రామస్వామి, దయానంద్ యాదవ్, మోహన్‌రెడ్డి, విష్ణుచారీ, కౌడె మహేష్, నవీన్‌రెడ్డి, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బండమాదారంలో : మేడ్చల్ మండలంలోని బండమాదారం గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ మేడ్చల్ అసెంబ్లీ నియోజవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి సమక్ష్యంలో శుక్రవారం ఇతర పార్టీ నాయకలు బీఆర్ఎస్‌లో చేరారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

నేడు, రేపు ఎన్నికల పోలింగ్ అధికారులకు ఎన్నికల శిక్షణ : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 3, ప్రభాతవార్త : ఈ నెల 4,5తేదీలలో పోలింగ్ అధికారులకు, ఎపిఓలకు, ఓపిఓలకు.మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని, శిక్షణకు హాజరు కాకుంటే ఆర్పీఏ ప్రకారం చర్యలు తీసుకోవటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి పిఓలకు, ఎపిఓలకు,ఓపిఓలకు, మైక్రోఅబ్జర్వర్లకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని,తప్పకుండ హాజరు కావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 4,5తేదీల్లో 2,877మంది పిఓలకు, ఏపిఓలు 2,877మందికి, ఓపిఓలు 5754మందికి, మైక్రోఅబ్జర్వర్లు 520మందికి అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో రిట్నింగ్ అఫీసర్, డిఎల్ఎంటిఎస్, ఎసిఎల్ఎంటిఎస్, సెక్టోరియల్ ఆఫీసర్ల ద్వారా శిక్షణ ఇవ్వటం జరుగుతుం దన్నారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కేటాయించిన సెంటర్‌లలో ఆయా (ఐదు) చోట్ల శిక్షణ ఇవ్వటం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగా ఆరు నామినేషన్లు దాఖలు

-ఐదు నియోజకవర్గాల్లో ఆర్ఓ ఆఫీస్‌ల వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు
-మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 3, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించి తొలి రోజున ఆరు నామినేషన్లు దాఖలు అయినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొ న్నారు. శుక్రవారం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నామి నేషన్ల స్వీకరణ కార్యక్రమం ఆరంభమైంది. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో తొలిరోజున అందిన నామినేషన్ల వివరాలను తెలియజే శారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు, ఉప్పల్ నుం చి రెండు, మల్కాజ్‌గిరి నుంచి ఒకటి, కూకట్‌పల్లి నుంచి ఒకటి నామినేషన్లు అందినట్లు ఆయన వెల్లడించారు. అయితే కుత్బుల్లా పూర్‌లో మాత్రం ఒక్క నామినేషన్ కూడ తొలిరోజున దాఖలు కాలే దు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శ్రీధర్‌రెడ్డి జిన్న, ప్రవీ ణ్‌కుమార్‌రెడ్డి గౌని లు స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు దాఖలు చేశారు. అదే విధంగ మల్కాజ్‌గిరి స్థానం నుంచి జాజుల భాస్కర్ శ్రమజీవి పార్టీ నుంచి నామినేషన్‌ను దాఖలు చేశారు. అదే విధంగ కూకట్‌పల్లి నుంచి చంద్రశేఖర్ చలిక స్వతంత్ర అభ్యర్థిగ నామినేషన్ దాఖలు చేశారు. ఉప్పల్ నుంచి రేవు చిన్న ధనరాజు స్వతంత్ర అభ్యర్థిగ నామినేషన్ దాఖలు చేశారు. అదే నియోజకవర్గం నుంచి ఎం.మల్లేశం తెలంగాణ ప్రజా జీవనరైతు పార్టీ నుంచి నామినేషన్ వేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ వివరించారు. అ యితే కుత్బుల్లాపూర్ నుంచి మాత్రం ఒక్క నామినేషన్ కూడ దాఖ లు కాలేదని అన్నారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాం తంగ జరిగిందన్నారు. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండ ముందస్తుగ అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాట్లు చేసిన ట్లు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గ కేంద్రాల్లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యా లయాల వద్ద నామినేషన్ల స్వీకరణ సందర్భంగ ముందస్తుగ పకడ్బం ధీగ ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 10వ తేదీ వర కు ఈ నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనుంది. మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి నామినేషన్లను కీసరలోని ఆర్డీఓ కార్యాలయంలో స్వీకరించటం జరుగుతుంది. మల్కాజ్‌గిరి నియో జకవర్గానికి సంబంధించి డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ మల్కాజ్‌గిరిలో నామినేషన్లు స్వీకరిస్తున్నారు. కుత్బుల్లాపూర్‌కు సంబంధించి డిప్యూ టీ కమిషనర్ ఆఫీస్ కుత్బుల్లాపూర్‌లో స్వీకరిస్తున్నారు. కూకట్‌పల్లికి సంబంధించి డిప్యూటీ కమిషన్ ఆఫీస్ కూకట్‌పల్లిలో నామినేషన్లను స్వీరిస్తున్నారు. ఉప్పల్‌కు సంబంధించి డిప్యూటీ కమిషనర్ ఆఫీస్ ఉప్పల్‌లో నామినేషన్లను స్వీకరిస్తున్నారు. ప్రతి రోజు ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు (పనిదినములలో) నామినేషన్ల స్వీకరణ కొనసాగుతుంది.

శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు కృషి

-జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి

వికారాబాద్,నవంబర్ 03, ప్రభాతవార్త:

శాంతియుత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు జరిగేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ సి.నారా యణరెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శుక్రవారం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 9,41,365 మంది ఓటర్లు ఉన్నారని, వారిలో పురు షులు 4,22,159 మంది, మహిళలు 4,77,167 మంది, ట్రాన్స్ జెండర్స్ 39 మంది ఉన్నట్లు తెలిపారు. ఈ నెల 10 వ తేదీ వరకు ఓటరు తుది జాబితా వెలువడనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని నాలుగు నియోజక వర్గాల్లో 4 రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాలు ఏర్పాటు చేసి ఆర్వో లను నియమించామని అన్నారు. ఒక్క ఆర్వో కార్యాలయం పరిధిలో 24 మంది ఫ్లైయింగ్ స్కాడ్స్, 24 మంది సర్వేల్ టీం, 4 అకౌంట్ ఆఫీసర్లు, 8 మంది వీడియో సర్వేల్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనాల తనిఖీ ల్లో అనుమతి లేకుండా తరలిస్తున్న 1,99,5636 నగదు, బంగారు, వెండి ఆభరణాలు సీజ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాకు ఇద్దరు ఎన్నికల పరిశీ లకులు వచ్చారని, వారి ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణను నిర్వహించ నున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

చేసిన తేదీ నుంచి పోలింగ్ తేదీ వరకు వారి ఎన్నికల ఖర్చు రూ.40 లక్షలు దాటరాదని, ఒక వేళ ఎక్కువ ఖర్చు చేసినట్లు నిర్దారణ అయితే అభ్యర్థి ఎన్ని కల్లో పోటీ చేసేందుకు అనర్హుడని స్పష్టం చేశారు. 80 ఏళ్లు దాటిన సీని యర్ సిటిజన్లకు ఇంటి నుంచి ఓటు వినియోగించుకునే సదుపాయం కల్పి స్తున్నామని, అందుకు సంబంధించి వారు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుం దని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు శాంతిభద్రతల పరంగా పోలీసు శాఖ తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ర్యాలీలు, సౌండ్ సిస్టంమ్ లకు గాను సంబంధిత పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర్య అభ్యర్థులు పోలీసు శాఖ అనుమతి తప్పనిసరి తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా సరిహద్దుల్, జిల్లాలోని ప్రధాన చెక్‌పోస్టుల వద్ద 7 చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామని, ఇం దులో భాగంగా ఇప్పటి వరకు చేసిన తనిఖీలో రూ.1.91 కోట్లు నగదు, 10 కిలోల గంజాయి, మద్యం బాటిళ్లు సీజ్ చేసినట్లు తెలిపారు. నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైనందున ప్రతి ఆర్వో కార్యాలయం పరిధిలో డీఎస్పీ స్థాయి అధికారిని పర్యవేక్షణ నిమిత్తం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు జిల్లాలోని 293 మంది రౌడీషీటర్లను బైండోవర్ చేశామని, గత ఎన్నికల్లో కేసులు ఉన్నవారిని సైతం బండోవర్ చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఎన్నికల బందోబస్తు కోసం అదనంగా 3 కంపెనీల పోలీసు బలగాలు వచ్చాయని, మరో 3 కంపెనీల బలగాలు రానున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రజలు, ఆయా పార్టీల నాయకులు సహకరించాలని ఆయన కోరారు.

బిజెపి అభ్యర్థి రత్నం నామినేషన్ దాఖలు

-చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్

చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలో నామినేషన్‌ను వెస్తున్న బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం తనయుడు ప్రమోద్‌కుమార్

చేవెళ్ళ, నవంబర్ 3, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కెఎస్ రత్నం తరపున ప్రమోద్ కుమార్ నామి నేషన్ వెశారని చేవెళ్ల ఆసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సాయిరామ్ తెలిపా రు. శుక్రవారం బిజెపి అభ్యర్థి కెఎస్ రత్నం తరపున ఒక్క నామినేషన్‌ను మాత్రమే వెశారని తెలిపారు.నామినేషన్ వేసేందుకు ముగ్గురు వ్యక్తులతో కలిసి వచ్చి ఒక్క సేట్ నామినేషన్‌న్ దాఖలు చేశారని తెలిపారు.నామినేషన్ మొదటి రోజున ఒక్క నామినేషన్ మాత్రమే వచ్చిందని తెలిపారు.

బిఆర్ఎస్‌ను గద్దె దించడానికి ప్రజలు సిద్ధం : మంత్రి కిషన్‌రెడ్డి

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బాజపాలో చేరిన బిఆర్ఎస్ నాయకలు, మాజీ ప్రజా ప్రతినిధులు

కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వలన విసిగిపోయిన ప్రజలు మార్పును కోరుకుంటున్నారని జరుగ బోయే ఎన్నికలలో బిజెపి విజయకేతనం ఎగురవేస్తుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కందుకూరు మం డలంలోని వివిధ గ్రామాలకు చెందిన వివిద పార్టీల నాయకులు ప్రజా ప్రతిని ధులు మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ ఇ దేవేందర్‌రెడ్డిబిజెపి అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ల నాయకత్వంలో కిషన్‌రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతు తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛలేదని నియంత పాలన సాగుతుందన్నారు. ఈ పరిస్తితుల మారాలంటే ప్రజలకు సుస్తిర పాలన అందాలంటే ప్రత్యేక తెలంగాణ కోసం అసువులు బాసి న తెలంగాణ అమరవీరుల అశయాలుసాకారం కావాలంటే బిఆర్ఎస్ గద్దెది గాలని బిజెపి గద్దెనెక్కాలని ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. దాని కోసం జరుగబోయే ఎన్నికలలో బిజెపి కార్యకర్తలు ఈ 28 రోజులు కష్టపడి పనిచేయాలని ప్రజలను కలిసి బిజెపి అశయాలనువివరించాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి నాయకునికి కార్యకర్తకు సముచిత స్తానం ఉంటుందని అందరిలక్ష్యం తెలంగాణలో బిజెపి జెండాను ఎగురవేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో కందుకూరు మండల ఎంపిపి మంద జ్యోతిపాండు, రమేష్‌గౌడ్, అమరేందర్‌రెడ్డి, పున్నబిక్షపతి, రాములు, యాచారం పాండు, అంజయ్య, జంగారెడ్డి, బాలరాజ్ పర్వతాలు, కరుణాకర్, హరినాద్, హరిబాబు, తది తరులు పాల్గొన్నారు.

మంత్రి సబితారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన సబితారెడ్డి

కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త:

మండల పరిదిలోని చిప్పలపల్లి, సోల్లరావులపల్లి గ్రామాలకు చెందిన బిజెపి ,కాంగ్రెస్ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిదులు, నాయకులు కార్యకర్తలు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మన్నెజయేందర్, నియోజ కవర్గం ఉపాద్యక్షులు లక్ష్మినర్సింహ్మారెడ్డి ల నాయకత్వంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం సాయం త్రం జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సబితారెడ్డి వారికి పార్టీ కండువా లుకప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు గత 10 సంవత్సరాల కాలంగా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకా లకు ఆకర్షితులైన వివిద పార్టీల నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వారు అందిస్తున్న మనోస్థైర్యం కొండంత బలాన్ని ఇస్తుం దనిరాబోయే రోజులలో బిఆర్ఎస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వస్తుందని ప్రజాపాలన అందిస్తుదని పేర్కొన్నారు. జరుగబోయేఎన్నికలలో కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మబ్యపెట్టడానికి విపక్షాలు వస్తున్నాయని వారి మాటలు నమ్మితే మోసపోతారన్నారు. ప్రతి కార్త సైనికునిగా పనిచేసి ఎన్ని కలలో బిఆర్ఎస్ కు అత్యధిక మెజారిటీ వచ్చేలా పనిచేయాని సూ చించారు, ఈ కార్యక్రమంలో బాలకిష్ణ, రాంచంద్రారెడ్డి, కుమార్, పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనపై అవగాహన

కీసర,అక్టోబరు3,ప్రభాతవార్తఃి

భారత ప్రభుత్వ ఆద్వర్యంలో అవినీతి నిర్మూలణ వారోత్సవాల్లో భాగంగా వైర్లెస్ మానిటరింగ్ స్టేషన్ డిపార్మెంట్ ఆఫ్ టెలికం చర్లపల్లి వారు శుక్రవా రం నాగారం మున్సిపాలిటీలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైర్లెస్ మానిటరింగ్ స్టేషన్ ఇంచార్జి హరిబాబు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన విధి నిర్మాహణలో అవినీతికి పాల్పడకుండా తన సేవలను ప్రజలకు అందించాలని కోరారు.మనిషిలోని అత్యాశ ఆలోచనకు కారణమని పేర్కొ న్నారు.ప్రతి ఉద్యోగి అవినీతికి దూరంగా ఉంటూ,అవినీతి రహిత భారత దేశాన్ని తయారు చేసేందుకు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైర్లెస్ స్టేషన్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్,జిడి రాజు,బివి మురళి మనోహర్, రవీందర్,పురపాలక సంఘం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలణపై అవగాహన కల్పిస్తున్న వైర్లెస్ మానిటరింగ్ స్టేషన్ ఇంఛార్జి హరిబాబు

రెండో రోజు కీసరలో కొనసాగుతున్న బొడ్రాయి వేడుకలు

కీసరలో బొడ్రాయి వేడుకల్లో భాగంగా హోమంలో పాల్గొన్న సర్పంచ్ నాయకపు మాధురి

బొడ్రాయి వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

కీసర,అక్టోబరు3,ప్రభాతవార్తఃి

మండల కేంద్రమైన కీసరలో రెండవ రోజు బొడ్రాయి వేడుకలు వేద పండితు ల మంత్రోచ్చరణల మద్య కొనసాగుతున్నాయి.రెండవ రోజైన శుక్రవారం షష్ఠి రోజున గురువందనం,ప్రారంభ అవాహిత దేవత,నిత్య పూజ,చండీ హోమం,రుద్రహోమం మూల మంత్ర హోమం,మహస్నపనం, ధాన్యాధి వాసం,తీర్థ ప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలు జరిగాయి. సా యంత్రం ప్రదోషకాల ఫల పుష్ప శయ్యాధినాసం రాజోపచారులు,దీపారాదన సేవ,తీర్థ ప్రసాద వితరణ పూజా కార్యక్రమాలు జరిగాయి.గ్రామస్తులు అంద రూ తమ తమ ఇంటి నుండి బియ్యాన్ని బొడ్రాయి మీద పోయడం జరిగిం ది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్ శర్మ,ఎంపిటిసి తటాకం నారాయణ శర్మ,వివిద పార్టీల నాయకులు, గ్రామస్తు లు తదితరులు పాల్గొన్నారు.

బొడ్రాయి వేడుకల్లో మంత్రి మల్లారెడ్డిఃి

కీసరలోని బొడ్రాయి వేడుకల్లో రెండవ రోజైన శుక్రవారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ మంత్రిని శాలువా కప్పి సన్మానించారు.

కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం పెరిగింది : వీర్లపల్లి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

షాద్‌నగర్, నవంబర్ 3, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీతోనే పేద ప్రజలకు సరియైన న్యాయం జరుగుతుందని, అందుకే పార్టీకి ప్రజల్లో నమ్మకం పెరుగు తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం షాద్‌నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ... రాష్ట్రంలోని బీఆర్ఎస్ పార్టీ, కేంద్రంలోని బీజేపీ పార్టీలు ప్రజలను మోసం చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. కళ్లబొల్లి మాటాలు చేపుతూ పరిపాలన పూర్తిగా గాడితప్పిపోవడంతో 10 సంవత్సరాల నుంచి ప్రజలకు నమ్మకం పోయిందని ఆయన అన్నారు. తెలంగాణ బాగు కోసం ఆశీషించి ప్రాణత్యాగాలతో చేసిన ఎంతో మంది అమరులతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు పూర్తిగా అప్పులమయం అయిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమకారులు, కళాకారులు, ఉద్యోగులు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల వారు ఎన్నో పోరాటాల కృషి ఫలితంగా తెలంగాణ వచ్చిందని, ప్రజల ఆకాంక్షను తెలుసుకున్న సోనియమ్మ తెలంగాణ ఇస్తే దుర్మార్గమైన కుటుంబ పాలన వల్ల పూర్తిగా అస్తవ్యస్తమైందని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని మధ్యపాన రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజలు కోరుకున్న సంక్షేమం తెలంగాణలో లేదని ఆయన అన్నారు. నూతన ఒరవడితో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో దూసుకుపో తుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పరిపాలన కొరుకుంటుందని ఆయన అన్నా రు. ప్రజలు నమ్మిన విధంగా పార్టీ పనిచేస్తుందని ఆయన అన్నారు. నేడు రాష్ట్రంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని ఆయన అన్నారు. పార్టీ అధికారంలో రాబోతుందని, పార్టీపై నమ్మకం పెరిగినందుకే స్వచ్ఛందంగా చాలా మంది నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరుతున్నారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, టీపీసీసీ సభ్యు డు బాబర్‌ఖాన్, గిరిజన రాష్ట్ర నాయకుడు రఘు, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, సీనియర్ నాయకులు జమ్మడ్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు మళ్లీ షాక్ ..!

-డీపీసీ మాజీ సభ్యులు నర్సింలు తోపాటు
మున్సిపల్ మాజీ వైస్ చైర్‌పర్సన్ కాంగ్రెస్‌లో చేరిక

కాంగ్రెస్‌లో చేరిన డీపీసీ సభ్యులు నర్సింలు, రత్నమాల.

తాండూరు, నవంబరు 3, ప్రభాతవార్త: వికారాబాద్ జిల్లా తాండూరులో బీఆర్ఎస్ పార్టీకి మళ్లీ భారీ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు తాండూరు పట్టణంలో బీఆర్ఎస్ నేతలు, కార్య కర్తలు 'కారు' దిగి 'హస్తం' వైపు పరుగు తీస్తున్నారు. శుక్రవారం తాండూ రు మున్సిపల్ పరిధిలోని సాయిపూర్‌లో మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలుతో పాటు ఆయన భార్య మాజీ మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్ రత్నమాల బీఆర్ఎస్ పార్టీలో నుండి కాంగ్రెస్‌లో చేరారు. సాయిపూర్ ప్రాంతానికి చెందిన సుమారు 2000మంది కార్యకర్తలతో కలిసి వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి మనోహర్‌రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రంలో అభివృద్ధి చెందిందని అన్నారు. నిరుపేదలకు ఇండ్లు, సంక్షే పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలన లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి నేరవేర్చలేదన్నారు. ఇంటికో ఉద్యోగం, నిరుపేదలకు డబ్బుల్ బెడ్ రూం ఇండ్లు, నిరుద్యోగ బృతి తదితర హామీ లను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తూ వచ్చారని అన్నారు. కాంగ్రె స్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీ పతకాలను అమలు చేసి తీరుతుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి న్యాయం జరుగుతుందని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి తగిన బుద్ది చెప్పాలన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీని యర్ నాయకులు పట్లోళ్ల బాల్‌రెడ్డి, బంటు మల్లప్ప, అబ్దుల్ రావూఫ్, ప్రభాకర్‌గౌడ్, మసూద్, పెద్దెముల్ వైస్ ఎంపీపీ మధులత, కౌన్సిలర్ నీరజా, హాబీబ్‌లాల, బంటు వేణు, తాండ్ర రాకేష్, అబ్దుల్ ఖవి తది తరులు పాల్గొన్నారు.

బైక్ ప్రమాదం కాదు..హత్య

-బైక్‌పై నుండి కింద వేసి ప్రమాదంగా చిత్రీకరణ
-కేసు నమోదు చేసుకొని విచారించిన పోలీసులు
-పోలీసుల విచారణలో బయటపడ్డ నిజాలు

ధారూర్ నవంబర్3,ప్రభాతవార్త : భార్యను చంపి ప్రమాదంగా చిత్రీకరించిన భర్త ప్రకాష్‌ను విచారించి అతనే హంతకుడని నిర్ధారించామని సిఐ రామకృష్ణ తెలిపారు.శుక్రవారం ధారూర్ పోలీస్ స్టేషన్‌లో సిఐ రామకృష్ణ విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హత్యకు సంబంధించిన వివరాలను వెల్లడించారు.వికారాబాద్ జిల్లా బంటారం మండల పరిధిలోని మద్వాపూర్ (వెంకటాపూర్) గ్రామానికి చెందిన ప్రకాష్ తన భార్యను గత నెల అక్టోబర్ 25న అతని బైక్‌పై ఎక్కించుకొని బంటారం వెళ్తుండగా గేటు సమీపంలో ఓ గుంతలో బైక్ పడి ప్రమాదవశాత్తు తన భార్య తలకు గాయమై మృతి చెందిం దని బంట్వారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకుని పోలీ సుల విచారణలో భాగంగా మృతురాలి బంధువులు భర్తి ప్రకాష్‌పై అనుమానం వ్యక్తం చేయడంతో ప్రకాష్‌ను విచారించారు.దీంతో ప్ర

రాజకీయ పార్టీలను ప్రశ్నించాల్సిన సమయం ఆసన్నమైంది

-గిరిజనులందరూ ఏకతాటిపై నిలువాలి

-లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్ నాయక్

మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త ఃి గిరిజన హక్కులను కాలరాస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్న రాజకీయ పార్టీలను ప్రశ్నించేందుకు గాను గిరిజనులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని లంబాడ సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ధన్‌రాజ్ నాయక్ పిలుపునిచ్చాడు. శుక్రవారం ఆయన మేడ్చల్‌లో మాట్లాడుతూ గత ఎన్నో ఏండ్లుగా గిరిజనులను సక్రమంగా పట్టించుకోకుండా ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు మనల్ని వెనుకబాటు తనానికి గురి చేస్తున్నారని, అందుకు గాను ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమీకరణాల్లో భాగంగా అందరి అభిప్రాయాలను తెలుసుకుని మన భవిష్యత్ కార్యాచరణ ప్రకటించేందుకు వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నాడు. తెలంగాణాలో తాండాలకు గ్రామ పంచాయతీ, రెవెన్యూ హోదా ఇతర సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నాడు. రాజకీయంగా ఎంపిపి, జడ్పిటిసి,మార్కెట్ కమిటీతో పాటు, ఇతర కమిటీల్లో గిరిజనులకు తగిన ప్రాధాన్యత కల్పించకపోవడంతో ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విదంగా ఉందని,అన్నాడు. అందుకు గాను ఇదే అసలైన ప్రశ్నించాల్సిన సందర్భం ఆసన్నమైందని అందుకు గాను వారం రోజుల్లో చర్చా వేదిక ఏర్పాటు చేసుకునేందుకు అందరూ సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చాడు.

మసీదు ప్రార్థనలో మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్‌లోని మసీదులో నిర్వయించిన ప్రార్థనలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, నవంబర్ 3. ప్రభాతవార్త ఃి

మేడ్చల్‌లోని మసీదులో శుక్రవారం నిర్వయించిన ప్రార్థనలో కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మేడ్చల్ పెద్ద మసీదు, జిందా షామిదా దర్గాలో ప్రార్థనలు నిర్వయించిన అనంతరం మంత్రి మత పెద్దలను, ముస్లిం సోదరులను కలిసి మాట్లాడారు. తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించిందని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు లాయక్ అలీ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు మహబూబ్ అలీ, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తాం

-చేవెళ్ల డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి నాయక్ వెల్లడి

చేవెళ్ల విద్యుత్ కార్యాలయంలో విద్యుత్‌సమస్యలను స్వీకరిస్తున్న చేవెళ్ల డివిజన్ విద్యుత్ ఎడిఇ స్వామి నాయక్

చేవెళ్ళ,నవంబర్ 3, ప్రభాతవార్త

విద్యుత్ సమస్యలను సకాలంలో పరిష్కరిస్తామని, వినియోగదారులకు సేవలను అందించేందుకు విద్యుత్ శాఖ అధికారులు నిరంతరం అందుబాటులో ఉన్నారని చేవెళ్ల విద్యుత్ సబ్ డివిజన్ ఎడిఇ స్వామి నాయక్ అన్నారు. శుక్రవారం చేవెళ్ళ డివిజన్ కార్యాలయంలో వినియోగదారుల నుండి సమస్యలను స్వీకరించారు.ఈ సందర్భంగా చేవెళ్ల విద్యుత్ సబ్ డివిజన్ ఎడిఇ స్వామి నాయక్ మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామన్నారు. విద్యుత్ శాఖకు వినియోగదారులు బాకాయిలను చెల్లించాలన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలన్నారు. విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల విద్యుత్ ఎఇ జానీ మోయినుద్దీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

రోహిత్ రెడ్డి సొంత మండలంలో సర్పంచ్‌ల అసంతృప్తి

హస్తం గూటికి సర్పంచుల సంఘం అధ్యక్షురాలు

బషీరాబాద్,నవంబర్ 03,ప్రభాతవార్త:

బషీరాబాద్ మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షురాలు, బషీరాబాద్ సర్పంచ్ ప్రియాంక శ్రావన్ శుక్రవారం హస్తం గూటికి చేరారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి. ఆమెకు కండువ వేసి పార్టీలోకి స్వాగతించారు.ఎక్మాయి సర్పంచ్ నారాయణతో పాటు గ్రామానికి చెందిన 50 మందికి పైగా యువకులు బి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు సర్పంచ్‌లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సాయి రెడ్డి,ధుషన్ రెడ్డి, మున్నిప్రకాశ్ రెడ్డి, టి వెంకట్ రెడ్డి, బండారి నాగిరెడ్డి, బండారి వేణుగోపాల్ రెడ్డి, పులగారి నర్సిములు, పుప్పలి సాయిలు, నాదరిగ వెంకటయ్య, జిలాని మైముద్, పూలరి శ్రీనివాస్, ఎక్మాయి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు టి మహేశ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి వెంకటయ్య, సంజమొల్ల అశోక్ గౌడ్,తదితరులు ఉన్నారు.

జిల్లాకు ఎన్నికల పరిశీలకుల, వ్యయ పరిశీలకుల నియామకం : కలెక్టర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 3, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు ఎన్నికల పరిశీలకులు నియమితులైనట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో వివరించారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగ మేడ్చల్ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల పరిశీలకులు, వ్యయపరిశీలకులు ప్రత్యేకంగ నియమితులైనట్లు ఆయన వివరించారు. ఎన్నికల పరిశీలకులుగ మేడ్చల్ నియోజకవర్గంకు ఎస్‌కె జైన్, మల్కాజ్‌గిరి,ఉప్పల్‌కు పూర్వా గార్గ్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లికి అమన్మిట్టల్‌లు నియమితులైనట్లు తెలిపారు. వ్యయ పరిశీలకులుగా మేడ్చల్, మల్కాజ్‌గిరి, ఉప్పల్‌కు ప్రేమ్‌ప్రకాశ్ మీనా, కుత్బుల్లాపూర్‌కు, కూకట్‌పల్లికి నాగ్వే బాలాసాహెబ్ బాపూరావులు నియమితులైనట్లు కలెక్టర్ గౌతమ్ వివరించారు.

మంత్రి మల్లారెడ్డితోనే ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధి

-అబ్బసాని చేసిందేమిలేదు..కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలు

-మంత్రి చొరవతోనే ఆర్ఓబీ పనులు..బీఆర్ఎస్‌కే ఓటు అడిగే హక్కు

-పార్టీలు మారే నేతలపై ప్రజల్లో వ్యతిరేకత: భద్రారెడ్డి

ఘట్‌కేసర్‌లో బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయం ప్రారంభించిన సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ భద్రారెడ్డి, పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్

ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:

మంత్రి మల్లారెడ్డితోనే మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ రోడ్డులో గురుకుల్ ఎదురుగా, అంబేద్కర్ అంబేద్కర్ చౌరస్తాలో వాసవీటవర్స్‌లో శుక్రవారం వారు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్ కాంగ్రెస్‌పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరి తిరిగి కాంగ్రెస్‌లోకి వెళ్లారని ఆయనతోపాటు అనుచరులు వెళ్లారని తప్ప బీఆర్ఎస్ కార్యకర్తలు చేరలేదన్నారు. ఆరుగురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరినంత మాత్రాన బీఆర్ఎస్‌పార్టీకి నష్టం లేదని మున్సిపల్‌లో పార్టీ బలంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన రైల్వేవంతెన పనులు పూర్తి చేయడంలో అప్పటి ఎమ్మెల్యే కెఎల్ఆర్ విఫలమయ్యారని కాంగ్రెస్‌లో ఉన్న సర్పంచ్ యాదగిరియాదవ్ ఆర్ఓబీ నిర్మాణం పూర్తి చేయించకుండా ఇప్పుడు మంత్రి మల్లారెడ్డిని విమర్శించడం తగదన్నారు. కోర్టు కేసులో ఉన్న ఆర్ఓబీ భూసేకరణ పూర్తి కానప్పటికి మంత్రి మల్లారెడ్డి చొరవ తీసుకొని టెండర్ వేయించి నిధులు మంజూరు చేయించి అసంపూర్తి పనులు చేయిస్తున్నారని తెలిపారు. అబ్బసాని బీఆర్ఎస్‌లోకి వచ్చి పార్టీ పటిష్టత పాటుపడలేదని, ఆయన సర్పంచ్ ఉన్నప్పుడు పట్టణంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. మున్సిపల్ పాలకవర్గం అభివృద్ధి కోసం మంత్రి సహకారంతో ఎంతగానో కృషి చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు మానుకోవాలని వారు హితవు పలికారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీకి తప్ప ఆచరణ సాధ్యం కాని హామీలను గుప్పిస్తున్న కాంగ్రెస్‌కు ప్రజలను ఓటు అడిగే హక్కు లేదన్నారు. కాంగ్రెస్‌లో చేరాలని తమ కార్యకర్తలపై ఒత్తిడి తీసుకువస్తున్నారని కాంగ్రెస్‌తో ఒరిగేదేమిలేదని మంత్రి మల్లారెడ్డి తిరిగి గెలిచి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బండారి అంజనేయులు, కొమ్మిడి అనురాధ, షేక్‌జహంగీర్, కుతాడి రవీందర్, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, మాజీ ఎంపిటిసిలు మేకల నర్సింగ్‌రావు, చిల్కూరి గోపాల్‌రెడ్డి, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ ఎం పాల సుధాకర్‌రెడ్డి, మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు కొత్త కొండ వెంకటేశ్, పి.వెంకటేశ్వరరావు, అబ్బగోని మీనా, దేవరకొండ పద్మ, బీసీ సెల్ అధ్యక్షులు బర్ల హరిశంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు కుతుబుద్దిన్, నాయకులు బొక్క విష్ణువర్ధన్‌రెడ్డి, నోముల నవీన్‌ప్రకాష్, బొంత సుధాకర్, పల్లె విజయ్‌గౌడ్, బొక్క కృష్ణారెడ్డి, బొట్టు కృపానిధి, పి.మల్లికార్జున్‌రాజు, ఎంఎ.ఖలీల్‌అక్రమ్, యాదగిరిరావు, రొడ్డ యాదగిరి, సార మురళీగౌడ్, అబ్బగోని నాగరాజుగౌడ్, ఎండి.సిరాజ్, రాజాచారీ, హరికిషన్‌రెడ్డి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలో వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

-కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్

పోచారం మున్సిపల్ ఇస్మాయిల్ ఖాన్‌గూడ ఎల్లమ్మ దేవాలయం వద్ద బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభోత్సవం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ తదితరులు.

ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 3, ప్రభాతవార్త:

కాంగ్రెస్ మేనిఫేస్టోలో చేపట్టిన ఆరు సంక్షేమ గ్యారంటీ పథకాలను ఇంటింటికి పార్టీ కార్యకర్తలు ప్రచారం చేసి అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని తోటకూర వజ్రేశ్ యాదవ్ అన్నారు. గత పదేండ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమి లేదని అన్నారు. పోచారం మున్సిపల్‌లో శుక్రవారం బైక్ ర్యాలీ జెండా ఊపి ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడ ఎల్లమ్మ దేవాలయంలో పూజలు జరిపిన కాంగ్రెస్ అభ్యర్థి వజ్రేశ్ యాదవ్ అనంతరం బైక్ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బైక్ ర్యాలీ ఇస్మాయిల్ ఖాన్ గూడ నుండి యంనంపేట్, అన్నోజిగూడ, లక్ష్మీనర్సింహ కాలనీ, రాజీవ్ గృహకల్ప కాలనీ వరకు సాగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ అభ్యర్థి మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోకుండా తన అభివృద్ధిని కాక్షించినట్లు తెలిపారు. ప్రజలు అడిగిన పనులు చేపట్టకుండా మున్సిపల్, పంచాయతీ నిధులతో చేపట్టిన అభివృద్ధిలో పాల్గొని తనదిగా చెప్పుకున్నాడని అన్నారు. ఈ ఎన్నికల్లో మల్లారెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పుతారని నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వి. మహేశ్ గౌడ్, మాజీ సర్పంచులు గాంధారీ లక్ష్మినారాయణ, చిన్న నర్సింహులు గౌడ్, గణేశ్ యాదవ్, రామకృష్ణా రెడ్డి, సహదేవ్ గౌడ్, పోలగోని లక్ష్మీనారాయణ గౌడ్, చెన్నారెడ్డి, దేవేందర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. బైక్ ర్యాలీ ఇస్మాయిల్ ఖాన్‌గూడ, యంనంపేట్, మీదుగా అన్నోజిగూడ, రాజీవ్ గృహకల్ప కాలనీ వరకు సాగింది. కాంగ్రెస్ చేపట్టిన బైక్ ర్యాలీకి ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

పోతాయిపల్లిలో పర్యటించిన టిపిసిసి ఉపాధ్యక్షులు, సీనియర్ అధికార ప్రతినిధి

పోతాయిపల్లిలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డి,పాల్గొన్న జైపాల్‌రెడ్డి,బాలేశ్ పలువురు నాయకులు

ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్,పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

శామీర్‌పేట, నవంబరు 3, ప్రభాతవార్త

పోతాయిపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్ యాదవ్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి ఎస్.హరివర్ధన్‌రెడ్డిలు పర్యటించి కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని 15వ వార్డు పోతాయిపల్లిలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా,గడప,గడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని వారు అన్నారు. మేడ్చల్‌లో ఈ సారి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని కోరటం జరుగుతుందని, ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందని వజ్రేశ్‌యాదవ్, హరివర్ధన్‌రెడ్డిలు పేర్కొన్నారు. తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల బల్వంతరెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు బల్వంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,కౌన్సిలర్లు ఎస్,మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి,ఆర్. భరత్‌సింగ్,పి.మహిపాల్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మురళీగౌడ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరిక

ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:

బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి పెద్దఎత్తున బీఆర్ఎస్‌పార్టీలో చేరుతున్నారని మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్ ఎస్సీ కాలనీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. బోయిన్‌పల్లిలోని మంత్రి నివాసానికి వెళ్లి కలువగా గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మొల్లురం జంగయ్య, రఘుబాబు, మధు, సంజీవ, నరేశ్, నర్సింగ్, బలరాం, మహేందర్, వెంకట్, శంకర్, గండయ్య, సతీష్, నర్సింహ్మా, మల్లేశ్‌లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో వచ్చి మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌పార్టీలో చేరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మంత్రి మల్లారెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె.శౌకత్‌మియా, సహకార సంఘం డైరక్టర్ రేసు లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గంలో బిఆర్ఎస్‌ను గెలిపించడానికి ప్రజలు సిద్ధం

కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త: ప్రజలకోసం పనిచేసే నాయకురాలు సబితాఇంద్రారెడ్డిని గెలిపించుకుంటే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అని గతంలో ఈ ప్రాంతం నుండి గెలిచిన నాయకులు చేసిన పనులు నేడు మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేసిన అభివృద్ధి పనులను చూడాలని పనిచేసే నాయకులకు ఓటు వేస్తే ప్రజలకు మేలు జరుగుతుందని బిఆర్ఎస్‌నాయకులు ఓటర్లకు విజ్ఞప్తిచేశారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల వారిగా జరుగుతున్న ఇంటింటప్రచారంలో బాగంగా శుక్రవారం తిమ్మాపురం, ఆకులమైలారం, మన్నెగూడ గ్రామాలలో జెడ్పిటిసి బొక్క జంగారెడ్డి, మాజీ ఎంపిపి వట్నాల శోభఈశ్వర్‌గౌడ్, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, డి చంద్రశేఖర్, జి లక్ష్మినర్సింహ్మారెడ్డి, లచ్చానాక్, అమరేందర్‌రెడ్డి, మేఘనాద్‌రెడ్డి, వి ఈశ్వర్‌గౌడ్ అయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌ల ఆద్వర్యంలో పార్టీ కార్యాలయాల ప్రానంబోత్సవాలు చేసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో నాయకు గొరిగెరాజు, నందీశ్వర్, రాంరెడ్డి, బాలరాజ్, యాదిరెడ్డి, కాకిరాములు, దశరథ, చిర్రసాయిలు, సామయ్య, రాజశేకర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి, నాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

జనాదరణ చూసి కాంగ్రెస్‌పై కుట్రలు : కృష్ణానాయక్

కందుకూరు, నవంబర్ 3, ప్రభాతవార్త: పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసే కాంగ్రెస్‌పార్టీ ద్వారానే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ క్రిష్ణా నాయక్ పేర్కొన్నారు. గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో బాగంగా శుక్రవారం మండల పరిదిలోని పులిమామిడి,జైత్వారం, గ్రామాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఆనాడు కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్దే నేటికి గ్రామాలలో కనిపిస్తుందన్నారు. కాంగ్రెస్‌పార్టీకి వస్తున్న జనాదరణను చూసి జీర్నించుకోలేని బిఆర్ఎస్ పార్టీ దానికి కాపుకాస్తున్న బిజెపి అధికారాన్ని అడ్డు పెట్టుకునివ్యవస్తలను పురమాయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను ఇబ్బందులకు గురిచేస్తు అత్మస్థైర్యాన్ని దెబ్బతీయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ విజయకేతనం ఎగురవేస్తుందని ప్రజల ఆశలు అకాంక్షలు నెరవేరుస్తుందని అయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాకులు సిద్దేశ్వర్‌గౌడ్, పాండురంగారెడ్డి,రవీందర్, నరేందర్, రవి, శంకర్, సంతోష్, గంగాదర్‌రెడ్డి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ద్వారానే అభివృద్ధి పనులు: చైర్‌పర్సన్

కొండాపూర్‌లో ఇంటింటికి ప్రచారం నిర్వహిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్, నవంబర్ 3, ప్రభాతవార్త:

మంత్రి మల్లారెడ్డి సహకారంతో ఘట్‌కేసర్ మున్సిపల్ అభివృద్ధి జరిగిందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముళ్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 1, 8 వార్డుల పరిధిలోని కొండాపూర్‌లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్, స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డితో కలిసి ఇంటింటికి ప్రచారం చేశారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీ, బీటీ రోడ్లు, వీధిదీపాలు ఏర్పాటు చేశారని తెలిపారు. ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని తిరిగి మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డిని గెలిపిస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు చందుపట్ల ఆశ్వినీ, మున్సిపల్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు పడిగెం వెంకటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి బొంత సుధాకర్, మందడి శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, శేఖర్, అంజి పాల్గొన్నారు.

శంకర్‌పల్లి మున్సిపాలిటీ వరిధిలోని దర్గాలో ప్రార్థనలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య

యాడారంలో పర్యటించిన జడ్పీటిసి, ఎంపిపి

యాడారం గ్రామంలో గడప,గడపకు బిఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు సుజాత, నాయకులు,మహిళలు

శామీర్‌పేట, నవంబరు 3, ప్రభాతవార్త

యాడారం గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు నిర్వహించిన గడప,గడపకు బిఆర్ఎస్ కార్యక్రమంలో శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు సుజాత, పార్టీ నాయకులు పర్యటించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేట మండలంలోని యాదారం గ్రామంలో గడప,గడపకు బిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించి బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధిని వివరించారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలని మంత్రి మల్లారెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని గడపగడపకు తిరిగి వారు కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కారుకు ఓటు వేసి కెసిఆర్ నాయకత్వాన్ని బలపర్చుదాం

- ఎల్గనమోని మురళీయాదవ్



ప్రచారం నిర్వహిస్తున్న యువ నాయకుడు మురళీయాదవ్, తదితరులు.

కొండుర్గు, నవంబర్ 3, (ప్రభాతవార్త) :

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్య మంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చుదామని బీఆర్ఎస్ యువ నాయకులు ఎల్గనమోని మురళీ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన బారాస ఎమ్మెల్యే అభ్యర్థి ఎల్గనమోని అంజయ్యయాదవ్‌కు మద్దతును మండల పరిధిలోని విశ్వనాథ్‌పూర్, చెర్కుపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాయ మాటలను నమ్మి మోసపోవద్దని, తర్వాత గోస పడుతామని ప్రజలను కోరారు. తెలంగాణ ప్రభుత్వం గత 10 సంవత్సరాలలో ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని రాష్

గుండు గుత్తగా బీఆర్ఎస్‌కు గుడ్ బై

-కాంగ్రెస్‌లోకి ఆగని వలసల పర్వం

వెంకమ్మగూడలో వీర్లపల్లి శంకర్ సమక్షంలో చేరిన నాయకులు

నందిగామ నవంబర్3,ప్రభాతవార్త : షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నుండి కారు దిగి కాంగ్రెస్ పార్టీలోకి వలసల పర్వం కొనసాగుతుంది.నందిగామ ఎంపిపి ఎం.ప్రియాంక,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ దంపతులు బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్ స్వంత గూడిలోకి చేరడంతో అదే బాటలో ఆయన అనుచరులు కాంగ్రెస్ బాట పట్టారు.శుక్రవారం నందిగామ మండలం వెంకమ్మగూడలో వేణు,వడ్డే శ్రీను,చేగూరు కాంగ్రెస్ నాయకులు నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సమక్షంలో సుమారు 40మందికిపైగా బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వారందరికి కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరినవారిలో వార్డు సభ్యురాలు శోభారాణి,వేణు దంపతులు,ఎన్ఎస్‌యుఐ యూత్ అధ్యక్షుడు దేవేందర్‌తో పాటు పలువురు భారీగా చేరిన వారిలో ఉన్నారు.సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య,మంకాల శ్రీశైలం,చెగూరు రాజశేఖర్,తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీతో సబండ వర్గాల అభివృద్ధి

-కాంగ్రెస్ ప్రచారంలో ఎంపిటిసి కొమ్ము కృష్ణ

నందిగామలో 1వ.వార్డులో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నందిగామ నవంబర్3,ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ పాలనలోనే సబండ వర్గాల అభివృద్ధి సాధ్యమని జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు నందిగామ ఎంపిటిసి-2 కొమునమ కృష్ణ అన్నారు. శుక్రవారం నందిగామ గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పిట్టెల రాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలను గడప గడపకు తిరిగి వివరించారు.కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలుపించుకుందామని ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జంగ నర్సింలు,జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి,సింగిల్ విండో వైస్ చైర్మన్ జంగ రజినికాంత్, శివ్వగల్ల సుమన్,ఎపూరి ఆనందం,జిల్లెల మనోజ్‌రెడ్డి,ఉమ్మెంతాల అంతయ్య,తదితరులున్నారు.

ఆదరించండి అభివృద్ధి చేస్తాం

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 03,(ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీని అధరించి గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. శుక్రవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని గుంజల్ పహాడ్, పద్మారం, జాకారం, పెద్ద ఎల్కిచర్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చలివేంద్రంపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి అన్ని వర్గా ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హాయమంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఆయన పెర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాదయ్య, బాల్‌రాజు, గోపాల్, ఎంపిటిసిల సంఘం మండల అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, మైనారిటి సెల్ వర్కింగ్ ప్రసిడెంట్ అన్వర్, వెంకటేష్, గోపాల్, అశోక్, జంగయ్య, నర్సింహులు, ధామోదర్, శ్రీనివాస్, చందు, నవీన్, యాదయ్య, రఘురామ్‌లుగౌడ్, నవీన్‌గౌడ్, మోహన్, పాల్గొన్నారు.

కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి బీజేపీని గెలిపించండి

ఆమనగల్లు, నవంబర్03, ప్రభాతవార్త: కల్వకుర్తి ప్రాంత అభివృద్ధికి బీజేపీని గెలిపించాలని బీజేపీ శ్రేణులు మున్సిపల్ చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్యలు అన్నారు. వెనుకబడిన కల్వకుర్తిని అభివృద్ధి సాధించడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పూర్తిగా విఫలం చెందారని వారు ఆరోపించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డులో గల 185 బూత్ కమిటీ ఆధ్వర్యంలో శివాలయం కాలనీలో శుక్రవారం బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. బూత్ కమిటీ అధ్యక్షుడు జెనిగల గిరియాదవ్ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, చెక్కాల లక్ష్మణ్, గోరటి నర్సింహ్మా, చెన్నకేశవులు, వడ్డె రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, బైకని శ్రీశైలంయాదవ్, కండెసాయి హాజరైనారు. ఈసందర్భంగా సంప్రదాయబద్దంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురులు మాట్లాడుతూ కల్వకుర్తి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా తల్లోజు ఆచారిని గెలిపించాలని కోరారు. 5సార్లు ఎన్నికల బరిలో నిలిచి ఓటమి చెందిన తల్లోజు ఆచారి ప్రజాక్షేత్రంలోనే ఉంటూ ప్రజాసేవ అందించాడని అన్నారు. నవంబర్30న జరిగే ఎన్నికల ఓటింగ్‌లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఆచారిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో వడ్డె రాజు, నాగిళ్ళ లక్ష్మణ్, బండమీది మహేశ్, లింగంపల్లి అశోక్, లండం చంద్రయ్య, ముక్కెర వెంకటేశ్, నాగిళ్ళ బుచ్చయ్య, తోట అశోక్, కృష్ణయ్య, గాజుల జంగయ్య, సామల నర్సింహ్మా, శ్రీను తదితరులు ఉన్నారు.

శివాలయం కాలనీలో బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఆపార్టీ శ్రేణులు

సర్వేలన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయి!

ఎంపిపి స్వగృహంలో సమావేశమైన పీఎస్సార్,సిపిఆర్,ఎమ్మాస్సార్‌ల దృశ్యం

నందిగామ నవంబర్3,ప్రభాతవార్త :

సర్వేలన్ని ఈసారి కాంగ్రెస్ పార్టీయే ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెబుతున్నాయని అటు రాష్ట్రంలో ఇటు షాద్‌నగర్ ఈసారి కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు దీమా వ్యక్తం చేశారు.శుక్రవారం సాయంత్రం నందిగామ

-షాద్‌నగర్‌లో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
-బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడే సమయం వచ్చింది
-మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టీకరణ

మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడురాలు ఎం.ప్రియాంక ఉమ్మడి మండలాల మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్ దంపతులతో పాటు ఆయన అనుచరులు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఎంపిపి స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి,షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా సిపిఆర్,ఎమ్మెస్సార్‌లు మాట్లాడుతూ...బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అబద్దాల హామీలు నమ్మక కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.ప్రభుత్వం ఏర్పడగానే ఇచ్చిన 6 గ్యారంటి హామీలను వెంటనే అమలు పరుస్తారని చెప్పారు.షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు వీర్లపల్లి శంకర్ గెలుపుకై విస్తృతంగా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేశారు.గత పదేళ్లుగా తెలంగాణలో అధికారంలో ఉన్న కెసిఆర్ పూర్తి రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబానికి దోచిపెట్టారని ఆరోపించారు.ప్రజలు బీఆర్ఎస్ పాలనలో పూర్తి విసిగి ఉన్నారని తెలిపారు.ప్రతి కార్యకర్త ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

అన్ని వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న మహోన్నతుడు కెసిఆర్

-కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్

కడ్తాల్,నవంబరు 03 ప్రభాతవార్త :

అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ పార్టీ కల్వకుర్తి నియోజకవర్గంలో గులాబీ జెండాను ఎగరవేద్దామని ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల పరిధిలోని రేఖ్యతండా గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పెద్ద ఎత్తున నిర్వహించిన ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుబంధుతోపాటు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని గుర్తు చేశారు. సాగు, త్రాగునీరు, వ్యవసాయ రంగానికి సైతం 24 గంటలు కరెంటు అందిస్తున్న కెసిఆర్ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలోకి తీసకొచ్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని, అమలు చేయలేని హామీలతో ఓట్లు అడిగేందుకు వస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను, నాయకులను నిలదీయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి జర్పుల దశరథ్‌నాయక్,

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కంబాల పరమేష్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, వైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్, రైతు సమన్వయ అధ్యక్షులు జోగు వీరయ్య, రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, హరిచంద్‌నాయక్, సులోచన సాయిలు, కుమిలి బాలాజీ, భాగ్యమ్మ జంగయ్య గౌడ్,గుర్క కృష్ణయ్య యాదవ్, ఎంపిటిసి సభ్యులు లచ్చిరామ్‌నాయక్, బొప్పిడి గోపాల్, మంజుల చంద్రమౌళి, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని అదరించాలి : కల్వకుర్తి ఎన్నికల ఇంచార్జీ గోలీ

ప్రచారం నిర్వహిస్తున్న గోళీశ్రీనివాస్ రెడ్డి

మాడ్గుల,నవంబర్03,ప్రభాతవార్త:-

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని అదరించాలని కల్వకుర్తి ఎన్నికల ఇంచార్జీ,రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలంలోని ఫీరోజ్‌నగర్,నాగిళ్ల,కాట్రాంతాండ,గుడితాండ గ్రామాలలో కల్వకుర్తి బిఆర్ఎస్ అభ్యర్థి గుర్క జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు ప్రకటించిన ఎన్నికల మేనిఫిస్టో గురించి ప్రజలకు వివరించారు.తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కేసిఆర్ తోనే సాధ్యం అన్నారు.రాష్ట్రప్రజలు ముఖ్యమంత్రిగా మూడవసారి కేసిఆర్‌ను గెలిపించాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్‌ని గెలిపిస్తే అభివృద్దిలో మన ప్రాంతం అభివృద్ధి చెందుతుదన్నారు.ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ శంకర్ నాయక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమల్ల సుభాష్, సర్పంచ్‌లు రమేష్‌రెడ్డి,జంగయ్య,కృష్ణరెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు సత్తయ్య, లాలయ్యగౌడ్,రాంరెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,వెంకటేశ్వర్‌రావ్,ధర్మరెడ్డి,యాదయ్య.చలవ ందగౌడ్,సురమళ్ళ చెన్నయ్య,భూపతిరెడ్డి,నాగిళ్ల మహేష్,బన్నె వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు కాయంమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి,మాజీ ఎంపీపీ జైపాల్ నాయక్ అన్నారు.శుక్రవారం మండలంలోని పల్లెతాండ,జర్పుల తాండ,పల్లు తాండలలో కల్వకుర్తి అభ్యర్థి గుర్క జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.గ్రామాలలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు చేసిన అభివృద్ధి ప్రజలకు వివరించారు.రాష్ట్రం ప్రగతి పధంలో నడవలంటే బిఆర్ఎస్‌కు పటం కట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో పల్లుతాండ సర్పంచ్ వాసురాం నాయక్, యాదిరెడ్డి,కళయాదయ్య,దేవులా నాయక్,హీరాదేవి,పద్మశ్రీనివాస్,ఎంపిటిసి సభ్యులు గ్యార వెంకటయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ నిరంజన్‌జీ,బుర్రి శ్రీను, నరేందర్,రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో అంజయ్య యాదవ్ ప్రచారం

షాద్‌నగర్, నవంబర్ 3, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోజకవర్గ అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాద్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలుకుతున్నారు. శుక్రవారం ప్రచారంలో భాగంగా కేశంపేట మండల పరిధిలోని సంగెం, పుట్టోనిగూడ, వేములనర్వ గ్రామాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, నాయకుల ఘగ స్వాగతం పలికారు. సంగెం గ్రామంలో సర్పంచి రేణుక జంగయ్య, సీనియర్ నాయకుడు విష్ణు ఆధ్వర్యంలో మహిళల ఆటపాటలతో గ్రామంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ గ్రామ గ్రామానికి అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరించారు. అదేవిధంగా వేములనర్వ గ్రామంలో సీనియర్ నాయకుడు పర్వత్‌రెడ్డి ఆధ్వర్యంలో యువకులు బాణసంచా కాల్చుతూ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు స్వాగతం పలుకుతూ సంబరాలు జరుపుకున్నారు. గ్రామ పురవీధుల వెంట ప్రచార రథంపై ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో సహితం తమ ఓటు బీఆర్ఎస్ పార్టీకే వేయాలని ఆయన కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరుగుతుందని, గ్రామీణా ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందాలంటూ బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఆయన కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ప్రజలను నిలువునా మోసం చేశాయని తనదైన శైలిలో ప్రసంగించారు. అదేవిధంగా ఆయా

గిరిజన తండాలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్.

గ్రామాల్లో పార్టీ కార్యాలయాలను ప్రారంభించి, అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే భీశ్వకిష్టయ్య, మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్, సీనియర్ నాయకులు బుచ్చిగూడ వెంకట్‌రెడ్డి, మిట్టునాయక్, కాంట్రాక్టర్ యెన్నం గోపాల్‌రెడ్డి, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని దించేందుకు సిద్ధం కావాలి : వీర్లపల్లి శంకర్



కొందుర్గులో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్నవీర్లపల్లి శంకర్, తదితరులు.

కొందుర్గు, నవంబర్ 3, (ప్రభాతవార్త) : గతంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా మరోసారి అధికారం చేపట్టాలని ఓటర్లను మభ్యపెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దే దించేందుకు ప్రజలందరు సిద్ధం కావాలని కాంగ్రెస్ పార్టీ పీసీసీ కార్యదర్శి షాద్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొందుర్గు వచ్చిన ఆయన పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 10 సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ప్రజలు విసిగిపోయారని ఆరోపించారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందించే ఇందిరమ్మ రాజ్యం కోసం రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు, శ్యాంసుందర్‌రెడ్డి, దంగు శ్రీను, ఎ.కృష్ణారెడ్డి, మల్లేష్‌గౌడ్, కావలి యాదయ్య, రామయ్యగౌడ్, పురుషోత్తంరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, ఫయ్యూం, బోరిగ నరేందర్, పుర్ర రమేష్, తదితరులు పాల్గొన్నారు.

తొలి నామినేషన్ దాఖలు

ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డికి నామినేషన్ అందజేస్తున్న పివుల్స్ ప్రోక్షెక్షన్ పార్టీ నుండి సదానంద రెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబర్ 3, ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదలైయింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం 11గంటల నుండి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైయింది. ఈ క్రమంలోనే నామినేషన్లు దాఖలు చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నారు.ఈ మేరకు మొదటి రోజు తోలి నామినేషన్‌ను పివుల్స్ ప్రోటెక్షన్ పార్టీ నుండి సదానంద రెడ్డి తన నామినేషన్‌ను ఇబ్రహీంపట్నం ఎన్నికల రిటర్నింగ్ అధికారి అనంతరెడ్డికి అందజేశారు.

ప్రజల కోసం నిలబడతా : విష్ణువర్ధన్‌రెడ్డి

- నియోజకవర్గ ప్రజలతో ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి.

షాద్‌నగర్, నవంబర్ 3, (ప్రభాతవార్త) : నమ్ముకున్న పార్టీ, కొంత మంది నాయకులు తనకు సహకరించకపోయిన ప్రజల కోసం బరిలో నిలబడతా... గెలుపు కోసం పోరాడుతా అంటూ పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, బీజేపీ సీనియర్ నాయకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి భావోద్వేగంతో అన్నారు. సొంత డబ్బులతో ప్రజల కోసం పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశానని అయిన పార్టీలో కొంత మంది నాయకుల రాజకీయ కుట్రలను నమ్మి పార్టీ అధిష్టానం తనకు టికెట్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. భవిష్యత్ కార్యచరణలో భాగంగా శుక్రవారం పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి నియోజకవర్గ ప్రజలు, అతని ముఖ్యనాయకులు, కార్యకర్తలతో పట్టణంలోని బైపాస్ వద్ద ఉన్న కుంట్ల రాంరెడ్డి గార్డెన్‌లో విష్ణన్న ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో ప్రధాన మంత్రి సమక్షంలో బీజేపీ పార్టీలోచేరడం జరిగిందని, అప్పటి నుంచి ప్రజల అభివృద్ధే లక్ష్యంగా, వారి బాగు కోసం పార్టీపరంగా, ట్రస్టు తరుపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. పార్టీ ఎదుగుదల కోసం నిరంతరం కృషి చేశానని, గడపగడపకు బీజేపీ సంక్షేమాల గురించి వివరించడం జరిగిందని అయిన పార్టీ తన సేవలను గుర్తించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు ప్రతి గ్రామంలో ఆడపడుచులు, అన్నదమ్ములు తనను ఆదరిస్తున్నారని, వారి కోసం వచ్చే ఎన్నికల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే బరిలో నిలబడతానని, గెలుపు కోసం పోరాడుతానని ఆయన తెలిపారు. ఖచ్చితంగా నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, కార్యకర్తలు, అభిమానులు, నాయకుల అండ తనకు ఉందని వారి కోరిక మేరకు ఖచ్చితంగా పోటీ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లె ఆనంద్, కొడిచెర్ల సర్పంచి వెంకట్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ గెలుపు నల్లేరుమీద నడకే

-టిపిసిసి నాయకులు శాబాద్ దర్శన్

ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రజలతో మాట్లాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి భీమ్‌భరత్, నాయకులు,

మొయినాబాద్, నవంబర్ 3, ప్రభాతవార్త : చేవెళ్ల గడ్డపై భీమ్‌భరత్ గెలుపు నల్లేరు మీద నడకే అని టిపిసిసి రాష్ట్ర నాయకులు శాబాద్ దర్శన్ అన్నారు, శుక్రవారం మొయినాబాద్ మండలంలో ఉదయం నుండి తోల్కట్ట, ఎత్బార్‌పల్లి, నక్కలపల్లి, కేతిరెడ్డిపల్లి, కంచోమోన్‌గూడ, వెంకటాపూర్, శ్రీరాం నగర్, సురంగల్, గ్రామాల్లో, కాంగ్రెస్‌పార్టీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చేవెళ్ల గడ్డపై, కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, చేవెళ్లలో ప్రజలే, ముందస్తుగా కాంగ్రెస్ గెలుపును కరారు చేశారన్నారని చేవెళ్ల ఎమ్మెల్యే అభ్యర్థి భీమ్‌భరత్ అన్నారు.నా జీవితం ప్రజాసేవకే అంకితం, చేవెళ్ల ప్రజలు నన్ను ఒక్కసారి ఆశీర్వదించండి,ప్రజా పాలన ఎంటో చేసి చూపిస్తా,అన్నారు, ఈ కార్యాక్రమంలో మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయాగ్రామాల ఎంపీటీసి, సర్పంచ్‌లు, మాజి సర్పంచ్‌లు, కార్యాకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

తలకొండపల్లి నవంబర్3,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయన రెడ్డి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేసే సంక్షేమ పథకాలను శుక్రవారం విస్తృత స్థాయిలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ రెడ్డి సతీమణి మాధవి రెడ్డి ,సర్పంచ్ రమేష్ యాదవ్‌తో కలిసి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఎన్నికల్లో చేతి గుర్తుపై ఓటు వేసి కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణ రెడ్డిని అఖండా మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు.ఈ తొమ్మిదేళ్లు కెసిఆర్ ప్రజలను మోసం చేశారని విమర్శించారు.

బిజెపి చేరిన వివిధ పార్టీల యువకులు

తలకొండపల్లి నవంబర్3,ప్రభాతవార్త : తలకొండపల్లి మండల కేంద్రంలో హర్యానాయక్ తండా గ్రామపంచాయతీకి చెందిన సూర్య నాయక్ తండాలో ఆచారి గెలుపే లక్ష్యం వివిధ పార్టీల నుంచి భారీ ఎత్తున యువకులు బిజెపి జిల్లా కార్యదర్శి శానమోని పాండు నేతృత్వంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఆర్య నాయక్,శక్తి కేంద్ర ఇన్‌చార్జీలు దూర్గపురం బాలకృష్ణ,పసునూరి శ్రీకాంత్,ఈసారి బాలకృష్ణ,మధు బూత్ కమిటీ అధ్యక్షుడు పుట్ట నాగరాజ్,బిజెపి నాయక్ మల్లేష్ నాయక్,గోపాల్ నాయక్, శివ నాయక్,సంతు నాయక్,రాజ్ నాయక్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

మాడ్గుల,నవంబర్3,ప్రభాతవార్త:-

మాడ్గుల మండలంలో పల్లెతాండకు చెందిన వైసీఆర్‌టిపి,బిజెపి,బిఆర్ఎస్ నాయకులు పలువురు నాయకులు కార్యకర్తలు శుక్రవారం కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారికి కసిరెడ్డి నారయణరెడ్డి పార్టీ కాండువాలు కంపి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో శివ,యాదయ్య,బాగ్య, జంగ్య,లోక్య, హనుమంత్,లోక్య,బోజీ,శక్రు,లాల్య తదితరులు పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటిలు ప్రజల కు ఎంతో మేలుజరుగుతుందని అన్నారు.కల్వకుర్తి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారయణరెడ్డి గెలుపుకు ప్రతి ఒక్కర

పరిగి అభివృద్ధికై బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డిని గెలిపించండి

-బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి

చౌడపూర్ నవంబరు3,ప్రభాతవార్త :

పరిగి నియోజకవర్గం మరింత అభివృద్ధి జరగాలంటే పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొప్పుల మహేష్ రెడ్డిని మళ్లీ గెలిపించాలని చౌడపూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రతి గడప గడపకు తిరుగుతూ కెసిఆర్ అందించిన అభివృద్ధి,సంక్షేమ ఫలాలను ఓటర్లకు వివరించారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్ నాయక్,సొసైటి వైస్ చైర్మన్ నాగరాజు,మండల ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నర్సింలు,కో ఆప్షన్ సభ్యుడు జుబేద్, ఉప సర్పంచ్ శివ కుమార్,పాల నర్సింలు,బిఆర్ఎస్ యువ నాయకులు మఠం రాజశేఖర్,పరిగి అశోక్,దాసు,ముబిన్, రమేష్,లాలు,ఆకుల రవీందరన,భీమ్ సింగ్,రవి,షబ్బీర్, నర్సింలు, నరేష్,భాస్కర్,శంకర్,అనిల్ బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌడపూర్ యువకులు

చౌడపూర్ నవంబర్3,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని,నిరుద్యోగులకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని డిసిసి అధ్యక్షుడు,పరిగి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో చేరిన చౌడపూర్ నిరుద్యోగ యువకులకు హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు చేసిందేమి లేదని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగుల సమస్యలు తీరుతాయని స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని మండల కేంద్రానికి చెందిన వినయ్,నరేష్,సాయి, మహేష్,ప్రభాకర్, మణికంఠ, సంపత్,బాలరాజ్,నవీన్,భరత్,శేఖర్,హరీష్,పలువురు నిరుద్యోగ యువకులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.చౌడాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ గ్రాంథాలయ ,మోడల్ స్కూల్,ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టేడియం ఏర్పాటుకు కృషి చేయాలని యువకులు కోరగా, రామ్మోహన్ రెడ్డి హామీ ఇవ్వడంతో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరామని యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహా నాయక్,వెంకటయ్య గౌడ్,గోపాల్,రాము శివ,తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం

కోట్‌పల్లి,నవంబరు 03, ప్రభాతవార్త; నేడు మండలంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ అధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింగ్‌నాయక్ తెలిపారు. ఇందులో కోత్తపల్లి గ్రామంలో ఉదయం 8,గంటలకు ఎన్నారం ఉదయం 11,గంటలకు ఎన్కెపల్లి గ్రామంలో మధ్యాహ్నం 1,గంటకు బార్వాద్‌తాండకు మధ్యాహ్నం 2, గంటలకు మద్గుల్‌తండాకు సాయంత్రం 4, గంటలకు బార్వాద్‌కి 6,గంటలకు ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

బిఆర్ఎస్‌పార్టీ మూడవసారి అధికారంలోకి రాబోతుంది

-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి

బషీరాబాద్,నవంబర్3,ప్రభాతవార్త ఃబ షీరాబాద్ మండలంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇస్మాయిల్‌పూర్, జలాలపూర్, నిళ్లపల్లి,గ్రామాలలో ప్రజా ఆశీర్వద యాత్రను ఎమ్మేల్యేపైలెట్ రోహిత్‌రెడ్డి నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మేల్యే అభ్యర్థి వలస పక్షి,బయటి నుండి వచ్చిన వచ్చిన వారికి మన ఇంటి బాధ ఎలా అర్థం అవుతుందన్నారు.రాష్ట్రంలో మూడవసారి బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుంది అన్నారు.కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రలలో ఎన్నికలలో ప్రజలకు హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేయడం లేదన్నారు.గ్రామాల అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజురెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి,వైస్‌చైర్మన్ అజయ్‌ప్రసాద్,జడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి,నిలపల్లి సర్పంచ్ సువర్ణ ముకుంద్,జలాల్పూర్ సర్పంచ్ వంసంతవెంకటయ్య,వివిధ గ్రామాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

వీరాంజనేయ ముఖద్వారం నిర్మించడం అదృష్టం

భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కుమ్మరి స్వామి,సర్పంచ్ సౌమ్య తదితరులు

కుల్కచర్ల నవంబర్ 03,ప్రభాతవార్త :

వీరాంజనేయ ముఖద్వారం నిర్మించడం అదృష్టంగా భావిస్తున్నానని నిర్మాణ దాత కుమ్మరి స్వామి అన్నారు.శుక్రమారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని మైలమ్మ చెరువు శ్రీ వీరాం.జనేయ స్వామి ఆలయ ముఖద్వారానికి వేద పండితుల మంత్రోచ్చారణల మద్య భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ కార్యానికి అవకాశం కల్పించిన కుల్కచర్ల గ్రామ ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.ఆ వీరాంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆయన వేడుకున్నారు.దినదినాభివృద్ధి చెందుతున్న మైలమ్మ చెరువు ఆంజనేయ ఆలయానికి చాలా రోజులుగా ముఖద్వారం నిర్మించుకోవాలని ఎదురుచూశామని కుమ్మరి స్వామి ముందుకు వచ్చి కార్యారూపం దాల్చడంతో గ్రామ నాయకులు ప్రజలు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహకులు కడుమూరి రాంరెడ్డి,తమ్మలి రాంచంద్రయ్య,స్థానిక సర్పంచ్ సౌమ్య వెంకట్ రాంరెడ్డి,మాజి ఎంపిటిసి మాలె కృష్ణయ్యగౌడ్,సీనియర్ నాయకులు జోగు వెంకటయ్యగౌడ్,ప్రకాష్‌రెడ్డి, మహంతయ్య, రజక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి మోత్కూరి వెంకటేష్,మండల అధ్యక్షుడు టి.రాములు,మోత్కూరి లక్ష్మయ్య,వీరేశం,లింగంగారి రాములు,భీమయ్య,కాంగారి బాలకృష్ణ,పెంటయ్య, పగిడాల నర్సిములు,పగిడాల రాములు,సాయిలు, సత్యయ్య,రమేష్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి : అధికారి లింగ్యానాయక్

కొడంగల్,నవంబర్ 3ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకై నామినేషన్ వేసే అభ్యర్థులు విధిగా ఎన్నికల నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించాలని జిల్లా అడిషనల్ కలెక్టర్,కొడంగల్-72 అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ సూచించారు.శుక్రవారం నుంచి ఎన్నికల నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమవుతున్న దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల కమీషన్ సూచనల మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేసే అభ్యర్థులకు కొడంగల్ తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నామినేషన్ ప్రక్రియతో పాటు ఎన్నికల నిబంధనలపై పలు సూచనలు,సలహాలు చేశారు.ఎన్నికల నిబంధనలకు లోబడి పోటీ చేసే అభ్యర్థులు తమ ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు.ఎన్నికల నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.అక్టోబర్ 4 నాటికి చేపట్టిన ఓటరు నమోదు ప్రక్రియ అనుసరించి నియోజకవర్గంలో 2,30,000 మంది ఓటర్లు ఉన్నారని,వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకై నియోజకవర్గ వ్యాప్తంగా 275 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని తెలిపారు.ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేసేందుకు కోసం అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.అలాగే పోటీ చేసే అభ్యర్థులతో పాటు ఆయా పార్టీల నుంచి ఎన్నికల నిబంధనలకకు ఎలాంటి అటంకాలు కలుగకుండా నియోజకవర్గంలో వారి ప్రచార సరళిని పరిశీలించేందుకు,అలాగే పర్యవేక్షించేందుకు గాను ప్రత్యేక ఎన్నికల బృందం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోటీ చేసే అభ్యర్థులకు ఎన్నికల నిబంధనలు,నామినేషన్ ప్రక్రియపై సందేహ నివృత్తి చేసేందుకు తగు సలహాలు,సూచనలు అందించేందుకు కార్యాలయ ప్రాంగణంలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి తెలిపారు.అలాగే ఎన్నికల నిబంధనల మేరకు నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థితో పాటు మరో 4గురిని కార్యాలయంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు.సమావేశంలో అసిస్టేంట్ రిటర్నింగ్ అధికారి బి.విజయ్ కుమార్,డీఎస్పీ కరుణాసాగర్‌రెడ్డి,సీఐ రాములు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

తెలంగాణ ప్రజలంతా బీఆర్ఎస్ పార్టీ వైపే మొగ్గు : ఎంపి



కోత్తపల్లి గ్రామంలో మహిళలతో ఎంపీ రంజిత్‌రెడ్డి,

కోట్‌పల్లి,నవంబరు 03, ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఈ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ యాట్రిక్ కోట్టడం ఖాయమని చేవేళ్ళ ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని కోత్తపల్లి, మోత్కుపల్లి, జిన్నారం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఎన్నికల ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ.గతంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు చేసింది ఏమి లేదని బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినంక ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. తెలంగాణలో రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా,24, గంటలు ఉచిత విద్యుత్, రైతురుణ మాఫీ, ఇలాంటివి ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకోచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఒక్కప్పుడు మారుమూల పల్లెలలో మంచినీరు కోసం గ్రామాల్లో గంటల కోద్ది బోరుబావుల వద్ద ఉండేవారని తెలంగాణ వచ్చినంక తాగునీరు మీషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటింటికి మంచి నీరు సరఫరా చేయడం జరిగిందన్నారు.పేదల పెళ్ళిల కోసం కళ్యాణలక్ష్మి షాధిముభారక్, పథకం ఎంతో మందికి మేలు చేకుర్చిందన్నారు. గ్రామాలు అభివృద్ధి చేసుకోవాలంటే కారు గుర్తుకు ఓటు వేసి వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలన్నారు. గ్రామాలల్లో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన ఆరు గ్యారెంటీ పథకలు ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అయన దీమా వ్యక్తం చేశారు, ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్,ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంకటేష్‌యాదవ్, మండల సహకార సంఘం చైర్మన్ రాంచెంద్రరెడ్డి, మోత్కుపల్లి సర్పంచు పి. పాండురం గారెడ్డి,జిన్నారం,ఎంపీటీసీ బందయ్య,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దశరథ్ గౌడ్,నాయకులు గాండ్ల రాజు, నర్సిములు, అశోక్, సామెల్, బి,విఠల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి

- కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం

- కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి



ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మనోహర్‌రెడ్డి.

తాండూరు, నవంబరు 3, ప్రభాతవార్త :

గత తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అంతా అవినీతి మయంగా మారిందని... కాంగ్రెస్ హాయాంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొనసాగాయని కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ హయాంలో నిరుపేదలకు ఇండ్లు, సాగునీటి ప్రాజెక్టులు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. శుక్రవారం తాండూరు మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాత తాండూరు నుండి ప్రారంభంచిన ర్యాలీ రైల్వే గేట్, పటేల్ భగీచ, భద్రేశ్వర చౌక్, బస్వన్నకట్ట, మూర్వడ్ దర్గా, గాంధీచౌక్ మీదుగా సమద్ పంక్షన్ హాల్ వరకు నిర్వహించారు. ముందుగా పాత తాండూరులోని కోటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన ర్యాలీలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు. ర్యాలీలో కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన 6గ్యారెంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతి.. గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమంపై నాయకులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భద్రేశ్వర్ చౌక్‌లో మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ హాయాంలోనే నిరుపేదలకు ఇండ్లు, ఉపాధి కల్పించడంతో పాటు వ్యవసాయానికి సంబంధించి నీటి ప్రాజెక్టులను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. తాండూరు నియోజకవర్గంలో నిరుపేదలకు ఇండ్లు, సంక్షేమ పథకాలు అందాయని.. బీఆర్ఎస్ హయాంలో అవినీతి కుంబకోణంలో మునిగిపోయిందని, పార్టీ నాయకులకే సంక్షేమ పథకాలు అందించారని ఆరోపించారు. కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు ఎంతో మేలు జరుగనుందని తెలిపారు. తాండూరు ప్రజలు అవినీతి మయంగా మారిన బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పాలని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ర్యాలీలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి, అలీం, సర్దార్‌ఖాన్, అబ్దుల్ రావూఫ్, బాల్‌రెడ్డి, మహిళా నాయకురాలు కల్వ సుజాతతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా సమయంలో ఉచిత సేవలు అందించా : రామ్మోహన్‌రెడ్డి

పూడూరు నవంబర్ 03, ప్రభాతవార్త :

కరోనా సమయంలో తాను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉచిత సేవలు అందించానని,వచ్చే ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే ప్రజాసేవకే అంకితం అవుతానని వికారాబాద్ జిల్లా డిసిసి అద్యక్షుడు,పరిగి అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి టి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పూడూరు మండలం పరిధిలోని అంగడి చిట్టంపల్లి,చెన్‌గోముల్,మేడిపల్లి కలాన్,కడ్మూరు,మిట్టకంకల్ తదితర గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరు పోలీసు సిబ్బంది కాంగ్రెస్‌పార్టీ నాయకులపై కేసులు పెట్టడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు.గత పదేండ్లుగా అధికారంలో ఉన్న కెసిఆర్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కనీసం రోడ్లుకూడా వేయలేని దుస్థితి ఏర్పడిందని,నిరుపేదలకు ఇస్తామన్న ఇండ్లు,మూడెకరాల భూమి,రైతులకు రుణమాఫీ ఇచ్చిన పాపాన పోలేదని విమర్శించారు.ఇప్పటికీ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధే కనబడుతుందని తెలిపారు.అనంతరం చెన్‌గోముల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు భారీ ఎత్తున శ్రీనివాస్‌రెడ్డి అద్వర్యంలో,తుర్క ఎన్కెపల్లికి చెందిన సుమారు 50మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు తులసీ ప్రభాకర్ అద్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలోకి చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి రామ్మోహన్‌రెడ్డి పార్టీ కండువాకప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు,పూడూరు మండల పిఎసిఎస్ చైర్మన్ పట్లోళ్ల సతీష్‌రెడ్డి.పార్టీ సీనియర్ నాయకులు కదుమూరు ఆనందం,మాజీ ఎంపిపి భగవాన్‌దాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ వీరయ్యగౌడ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శలు కండ్లపల్లి శ్రీనివాస్, పెంటయ్య,మండల పార్టీ నాయకులు శ్రీనివాస్‌గుప్తా,సుధాకర్‌గౌడ్,సయ్యద్,అబ్జల్,సురేష్,సల్లాపుద్దీన్,పలు గ్రామాల సర్పంచులు,ఎంపిటిసిలు,ఆయా గ్రామాల నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పూడూరు మండలం చెన్‌గోముల్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నినదిస్తున్న డిసిసి అద్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి,తదితరులు

ప్రజలంతా బిఆర్ఎస్ వైపు..నాయకులు కాంగ్రెస్ వైపు

మాడ్గుల,నవంబర్03,ప్రభాతవార్త:-కల్వకుర్తి ప్రజలంత తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేకర్‌రావు,జైపాల్‌యాదవ్ వైపు ఉన్నారని కొంత మంది నాయకులు ఒక్క సామజిక వర్గం మాత్రమే కాంగ్రెస్ వైస్ ఉన్నారని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి,మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్ అన్నారు.మండలంలోని జర్పుల తాండలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ మాడ్గుల మండలంలో ప్రజలు జైపాల్ యాదవ్‌కు మద్దతు నిలుస్తున్నారని అన్నారు.ప్రచారంలో ప్రజల వద్దకు వెళ్లితే కేసిఆర్ ప్రభుత్వనికి అండగా ఉండాడనికి సిద్దంగా ఉన్నారని అన్నారు.కానీ కొంత మంది నాయకులు మాడ్గుల మండలంలో కాంగ్రెస్‌కు మేజర్టీ పెద్దగా వస్తుందని కళలు కంటున్నారని అన్నారు.మండలంలో బిఆర్ఎస్ వైపు ప్రజలు ఉన్నారని బిఆర్ఎస్ పార్టీకి ఖచ్చితంగా 3నుండి 4వేలు అధిక్యం వస్తుదని కల్వకుర్తిలో జైపాల్‌యాదవ్ 20వేల అధిక్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.నియోజక వర్గంలో అన్ని వర్గలు బిఆర్ఎస్ వైపు ఉంటే ఒక సామాజీక వర్గం మాత్రమే వారి వెంట ఉన్నట్లు వారు తెలిపారు. రైతులకు, వృద్దులకు,దివ్యాగులకు బిఆర్ఎస్ పార్టీ అంటేనే బరోస అన్నారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే తెలంగాణ సురక్షితంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వాసురాం నాయక్,యాదిరెడ్డి,యాదయ్య,దేవుల,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొడంగల్‌లో పర్యటించిన ఎన్నికల వ్యయ పరిశీలక అధికారి

ఎన్నికల అధికారులతో మాట్లాడుతున్న ఎన్నికల వ్యయ పరిశీలక

కొడంగల్,నవంబర్ 3ప్రభాతవార్త

అసెంబ్లీ సాధారణ ఎన్నికల సందర్భంగా కొడంగల్ అసెంబ్లీ స్థానానికి నియమితులైన ఎన్నికల వ్యయ పరిశీలక అధికారి రత్నాకర్ కాలో (ఐఆర్ఎస్) కొడంగల్‌లో పర్యటించారు.శుక్రవారం జిల్లా కేంద్రం నుంచి నేరుగా కొడంగల్ తహశీల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్,అసిస్టేంట్ రిటర్నింగ్ అధికారితో సమావేశం నిర్వహించారు.ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల ఖర్చులు తదితర అంశాలపై ఎన్నికల అధికారులకు పలు సూచనలు,సలహాలు అందజేశారు.

తెలుగుదేశం పార్టీకి రాజీనామా

-త్వరలో కార్యాచరణ తెలియజేస్తా : అడ్వకేట్ బాలముకుందం...

కుల్కచర్ల నవంబర్ 03,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవికి,పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు అడ్వకేట్ బాలముకుందం తెలిపారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని తన నివాసంలో ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం బిసి సంఘం నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి తెలంగాణలో పోటీ చేయడం లేదని అధిష్టాన నిర్ణయం మూలంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలిపారు.టిడిపి ద్వార బడుగు బటహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని బావించామని తెలంగాణలో పోటీ చేయవద్దనే నిర్ణయం ఇబ్బంది కలిగించిందని అందరి అభిప్రాయం మేరకు టిడిపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నాని భవిష్యత్తులో బిసిలకు సముచిత న్యాయం చేసే పార్టీలో కొనసాగుతానని కార్యాచరణ త్వరలోనే తెలియజేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,ముదిరాజ్ సంఘ నాయకులు బిసి వర్గాల నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సర్పంచ్ శంకర్ నాయక్

-పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరిక

కొడంగల్,సెప్టెంబర్ 3ప్రభాతవార్త

కొడంగల్ నియోజకవర్గంలో కాం గ్రెస్ పార్టీలోకి చేరికల పరంపర కొనసాగుతుంది.కొడంగల్ మండలంతో పాటు కోస్గి,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్,మద్దూర్ మండలాల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఇదివరకే కాంగ్రెస్ పార్టీలో చేరగా తాజాగా శుక్రవారం కొడంగల్ మండలంలోని పోశమ్మతండా సర్పంచ్ శంకర్‌నాయక్ తన అనుచరులతో కలిసి హైద్రాబాద్‌లోని జూబ్లీ హిల్స్‌లోని పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువాలతో కాంగ్రెస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడుతు ఈ సారి ఎన్నికల్లో కొడంగల్‌లో కాం గ్రెస్ పార్టీ విజయానికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ శంకర్ నాయక్, గోపాల్‌నాయక్‌లతో పాటు వార్డు సభ్యులు తండాకు చెందిన 100 మంది ఉన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అద్య క్షులు నందారం ప్రశాంత్,చిట్లపల్లి సర్పంచ్ వెంకట్‌రెడ్డి,గోడల రాంరెడ్డి తదితరులున్నారు.

హస్తం గూటికి బీఆర్ఎస్ మహిళా నాయకురాలు

హస్తం గూటికి చేరిన బీఆర్ఎస్ మహిళా నాయకురాలు.

తాండూరు, నవంబరు 3, ప్రభాతవార్త : బీఆర్ఎస్ మహిళా పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల మాధవి, ఆమె భర్త హనుమాన్ దేవాలయ చైర్మన్ గాజుల కమలాకర్‌లు హస్తం గూటికి చేరారు. శుక్రవారం వాల్మీకి నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మనోహర్ రెడ్డి వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అదేవిదంగా మహిళా విభాగం పట్టణ మాజీ అధ్యక్షురాలు సౌజన్య కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వారితో పాటు కాలనీకి చెందిన పలువురు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ లక్ష్మారెడ్డి, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, పట్లోళ్ల బాల్‌రెడ్డి, ప్రభాకర్‌గౌడ్, మసూద్, కల్వ సుజాత, కౌన్సిలర్ నీరజా, హాబీబ్‌లాల, నారా అశోక్, బంటు వేణు, తాండ్ర రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో మా మద్దతు రోహిత్‌రెడ్డికే .!

- తెలంగాణ ఉద్యమకారులు ముజీబ్

తాండూరు, నవంబరు 3, ప్రభాతవార్త : ఎన్నికల్లో మా మద్దతు ఫైలట్ రోహిత్‌రెడ్డికే అంటూ తెలంగాణ ఉద్యమ కారులు ముజీబ్ అన్నారు. శుక్రవారం తాండూరులోని ఆయన నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఉద్యమ కారులు ముజీబ్‌తో పాటు వీరమణి, ప్రకాష్‌గౌడ్, అక్కం పల్ల